మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

సిద్దిపేట జిల్లాలో 2477 లబ్ధిదారుల ఎంపిక


సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లా కేంద్రంలోని నిమ్రా గార్డెన్స్‌లో సోమవారం రాష్ట్ర కార్మికశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ హైమావతితో కలిసి సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని 2477 మంది లబ్దిదారులకు(విడో, దివ్యంగులు, ఒంటరి మహిళలు,గీతా కార్మికులు,చేనేత కార్మికులకు) కొత్త చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం,ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, రాష్ట్ర పద్మాశాలి కో-అపరేటివ్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం, ఆర్డీఓ సదానందం,ఎంపిసి చైర్మన్లు యాదగిరి,మహేందర్ యాదవ్, ఆర్టీఏ సభ్యులు డాక్టర్ సూర్యపర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి వివేక్‌వెంకటస్వామి,ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ హైమావతితో కలిసి సిఎం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు చీకుర్తి శేఖర్ ఎంపిక



మనూర్, నవంబరు 16, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన మనూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చీకుర్తి శేఖర్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. దౌల్తాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో చీకుర్తి శేఖర్ ప్రతిభ కనబర్చడంతో మహారాష్ట్రలోని షిర్డీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వైద్యనాథ్, పీడి మల్లికార్జున్‌లు శేఖర్ చీకుర్తిని ప్రత్యేకంగా అభినందించి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న చందన రవీందర్

పెండింగ్ పనులు పూర్తిచేయాలి

మంత్రికి మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్ వినతి

గజ్వేల్ టౌన్, నవంబరు 16, ప్రభాతవార్త : గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్ సోమవారం సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని కోటమైసమ్మ రోడ్డు, క్యాసారం రోడ్డు, ప్రజ్ఞాపూర్ బస్టాండ్, రింగ్‌రోడ్డు పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని అన్నారు. మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైనేజీలు మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

సిఎం సభా ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



సిఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్ధిపేట రూరల్, నవంబరు 16, ప్రభాతవార్త : సిఎం రేవంత్‌రెడ్డి ఈనెల 19న సిద్దిపేటకు రానుండడంతో జిల్లా కలెక్టర్ కె.హైమావతి సోమవారం జిల్లా కేంద్రం నాగదేవత గుడి సమీపంలోని 16 ఎకరాల విస్తీరణంలో నిర్వహించే బహిరంగ సభ నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 19న జరిగే సిఎం భారీ బహిరంగ సభ ప్రాంగణం మొత్తం ట్రాక్టర్,డోజర్లతో లెవెలింగ్ పనులు దాదాపు పూర్తి చేయడం జరిగిందని మైదానం మొత్తం పలు మార్లు వాటరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. మైదానం చుట్టూ బారీ కెడింగ్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని వాటరింగ్ పూర్తి కాగానే స్టేజి పనులు ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ స్థలాన్ని చదును చేయించాలన్నారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ అటెండర్ల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న టియుసిసి నాయకులు

నారాయణఖేడ్, నవంబరు 16, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అటెండర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని టీయూసిసీ (ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్) జిల్లా నాయకుడు చిరంజీవి డిమాండ్ చేశారు. సోమవారం కంగ్టి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు స్కూల్ అటెండర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన నిర్వహించి, ప్రజావాణిలో 19 దరఖాస్తులు అందజేశారు.ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ పాఠశాలల్లో పనిచేస్తున్న అటెండర్లకు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు. ప్రతి నెల ఒకటో తేదీన క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని, కనీస వేతనంగా రూ.21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి వారి కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాలన్నారు. పాఠశాలల్లో అటెండర్లు అందిస్తున్న సేవలకు తగిన గుర్తింపు ఇచ్చి న్యాయమైన వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిద్ధి రాములు, వెంకటరెడ్డి, చంద్రకాంత్, నల్లోండ, సక్రం, లలితమ్మ, మీరాబాయి, కిష్టమ్మ, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాచగిరిలో కార్తీక దీపోత్సవం


వర్గల్, నవంబరు 16, ప్రభాతవార్త : మండల పరిధిలోని నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి క్షేత్రంలో కార్తీక సోమవారం ఏడవ రోజున కార్తీక దీపోత్సవం,ఆకాశ దీపారాధన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బి.రంగాచారి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించగా అర్చక వేద పండితులు కార్తీక మాస విశిష్టతను భక్తులకు వివరించారు. కార్తీక మాసంలో సోమవారం పరమశివునికి అత్యంత ప్రీతి పాత్రమైనదన్నారు. దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు లింగాకారంలో దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో బి.జగన్నాథచారి, ఉప ప్రధాన అర్చకులు బి.హరిప్రసాద్‌శర్మ, గోపాలకృష్ణశర్మ, నాగరాజుశర్మ, ఆలయ సహాయకులు సుధాకర్, నరేందర్, భక్తులు పాల్గొన్నారు.



లింగాకారంలో దీపాలను వెలిగిస్తున్న భక్తులు

అర్హులందరికీ చేయూత పింఛన్లు

వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



చేయూత పింఛన్ మంజూరు పత్రాన్ని అందచేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

జోగిపేట, నవంబరు 16, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా సామాజిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతోనే తమ ప్రభుత్వం చేయూత పింఛన్లు మంజూరు చేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం సంగుపేటలోని శ్రీలక్ష్మీదేవి గార్డెన్స్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతీ పేదవాడికి విద్య, వైద్యం, సామాజిక భద్రత కల్పించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రజాప్రభుత్వం ప్రధాన లక్ష్యమని అన్నా. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 4.50 లక్షల చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. సంగారెడ్డిజిల్లాకు 18 వేలకుపైగా, అందోలు నియోజకవర్గంలో 3 వేలకుపైగా నూతన పింఛన్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులకు చేయూత పింఛన్లు ఆర్థిక భరోసా కల్పిస్తాయన్నారు. దేశ చరిత్రలో మొదటిసారిగా పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని. అలాగే అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డుల మంజూరుతోపాటు ఇందిరమ్మ ఇండ్లు అందచేస్తున్నామని అన్నారు.అందోలు నియోజకర్గంలో నాలుగువేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకాగా ఇప్పటికి వేయికిపైగా ఇండ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. సొంత స్థలం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయటంతోపాటు స్థలం లేని పేదలకు ఇండ్ల నిర్మాణం చేసి ఇచ్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి కోటీశ్వరులుగా ఎదగాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు పెద్దఎత్తున బ్యాంకు లింకేజీ రుణాలు, వడ్డీలేని రుణాలు అందిస్తూ ప్రోత్సహిస్తుందని మంత్రి పేర్కొన్నారు. మహిళా సంఘాలు తీసుకున్న రుణాలపై వడ్డీ చెల్లించే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, పెట్రోలు బంకులు, డ్రోన్ల నిర్వహణ వంటి వివిధ రంగాల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందన్నారు. అందోలు ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చెందుతుందని, యుతకు నాణ్యమైన విద్యతోపాటు నైపుణ్యాలను అందించి ఉపాధి కల్పించటమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. అందోలు వద్ద రూ.60 కోట్లతో ఫార్మసీ కళాశాల, రూ. 35 కోట్లతో లా కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యంగా బాలికలు పోటీ ప్రపంచంలో తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకొని ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఇక్కడి యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, ఈ ప్రాంతంలో కనీసం 10 నుంచి 15 వరకు పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. సింగూరు, అందోలు ప్రాంతాల్లో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తూ ప్రజల సంక్షేమంకోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ సమాజంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. జిల్లాలో 1,48,562మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ.32.73కోట్ల పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. తాజాగా మరో 18,591మందికి నూతనంగా చేయూత పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, ఆర్డీవో రమేశ్‌బాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జగదీశ్, డిఆర్‌డిఏ ఏపిడి సూర్యారావు, మున్సిపల్ చైర్మెన్ ఎస్.క్రిష్ణారెడ్డి, వైస్ చైర్మెన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), అందోలు తహశీల్దారు మధుకర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ తిరుపతి, చౌటకూరు,పుల్కల్ మండలాల తహశీల్దార్లు, ఎంపిడిలు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో అధికారులు లేక వెలవెల బోతున్న దృశ్యం

11 గంటలు దాటినా విధులకు హాజరుకాని అధికారులు

కార్యాలయాల వద్ద ప్రజల పడిగాపులు

పాపన్నపేట, నవంబరు 16, ప్రభాతవార్త : ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన గాడి తప్పుతోంది. ఉదయం 11 గంటలు దాటినా అధికారులు, సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో వివిధ పనులపై వచ్చే ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. పాపన్నపేట ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రజావాణిలో పరిస్థితి కనిపించింది. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి సైతం పలువురు అధికారులు గైర్హాజరయ్యారు. వచ్చిన వారు కూడా ఉదయం 11.30 గంటలవరకు ఒక్కొక్కరుగా చేరుకోవడంతో ఫిర్యాదుదారులు నిరీక్షించాల్సి వచ్చింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే సమయ పాలన లోపిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి విధులకు సకాలంలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలనికోరుతున్నారు.

ప్రజావాణి నామమాత్రపు నిర్వహణ..స్పందన అంతంతే

ధూళిమిట్టలో నిల్...మద్దూరులో మూడు దరఖాస్తులు

ధూళిమిట్ట, నవంబరు 16, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన అంతంతమాత్రంగానే కనిపించింది. సోమవారం ధూళిమిట్ట మండలంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఒక్క దరఖాస్తు కూడా రాకపోగా, మద్దూరు మండలంలో మూడు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ధూళిమిట్ట మండలంలో ప్రజావాణి కార్యక్రమానికి పూర్తిస్థాయి మండల అధికారులు హాజరుకాకపోవడం గమనార్హం. సంబంధిత మండల అధికారులు హాజరుకాలేని పరిస్థితుల్లో వారి స్థానంలో కింద స్థాయి అధికారులు కార్యక్రమానికి హాజరవుతున్నారు. దీంతో ప్రజావాణి కార్యక్రమంలో పూర్తిస్థాయి అధికారులు హాజరు తీరుపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.



లోగో ఆవిష్కరిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ ప్రదీప్‌జైన్

ఇండియా క్రీడా పోటీల లోగో, మస్కట్ ఆవిష్కరణ

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 16, ప్రభాతవార్త: రాష్ట్రంలో 2026 డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా క్రీడా పోటీలకు సంబంధించి రూపొందించిన అధికారిక లోగో, మస్కట్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంగారెడ్డిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు జాతీయ స్థాయిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఖేలో ఇండియా వంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకొని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ఖేలో ఇండియా క్రీడా పోటీల ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, క్రీడల పట్ల యువతలో అవగాహన, ఆసక్తి పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి అఖిలేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న ఎంపి

గజ్వేల్ టౌన్, నవంబరు 16, ప్రభాతవార్త :

గజ్వేల్ పట్టణంలోని పిడిచెడ్ రోడ్డులో గల జిన్నింగ్ మిల్లులో సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు ప్రారంభించనున్నట్లు బిజెపి గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బారు అరవిందలు తెలిపారు. కార్యక్రమానికి మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అభివృద్ధి, పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


మంత్రి వివేక్ వెంకటస్వామి



చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను అందజేస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యే సునీతరెడ్డి

నర్సాపూర్, నవంబరు 16, ప్రభాతవార్త..

అర్హులైన పేదలందరికీ చేయూత పెన్షన్ అందిస్తుందని కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి, మెదక్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో చేయూత లబ్ధిదారులకు పింఛన్ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి, పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన సాగుతోందన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు.నర్సాపూర్ నియోజకవర్గంలో 3775 మంది లబ్ధిదారులకు రూ.88,14,400 విలువైన పింఛన్లు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. మండలాల వారీగా :చిలిపిచేడ్ మండలానికి 364 మందికి చేయూత పెన్షన్ మంజూరు కాగా కౌడిపల్లి మండలానికి 598 మందికి, కొల్చారం మండలానికి 548 మందికి, మాసాయిపేట మండలానికి 263 మందికి, నర్సాపూర్ మండలానికి 555 మందికి, నర్సాపూర్ మున్సిపాలిటీ 244 మందికి, శివంపేట మండలానికి 720 మందికి, వెల్దుర్తి మండలానికి 483 మందికి చేయుత పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వివిధ కార్పొరేషన్ల ద్వారా కార్లు, ట్రాక్టర్లు పొందిన వారికి పెన్షన్లు అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ. శ్రీనివాస్‌రావు, ఆర్డీవో రామకృష్ణ,మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజుయాదవ్, వైస్ చైర్మన్ బుచ్చేష్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రాల మల్లేశం, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బాలల ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ సంగీత

బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి : అదనపు కలెక్టర్ సంగీత

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 16, ప్రభాతవార్త: బాలల హక్కుల పరిరక్షణతోపాటు సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంగీత ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సాధారణ ప్రజావాణితో పాటు బాలల ప్రత్యేక ప్రజావాణి నిర్వహించారు. మై డే, మై రైట్స్, మై ఫ్యూచర్ (నా రోజు, నా హక్కులు, నా భవిష్యత్తు) అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ సంగీత, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలితకుమారితో కలిసి బాలల నుంచి 50 అర్జీలను స్వీకరించారు. జిల్లా లోని పలు పట్టణ, గ్రామీణ, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన బాలలు తమ సమస్యలను అర్జీల రూపంలో అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. దివ్యాంగులకు పింఛన్లు మంజూరు చేయాలని, అదనపు తరగతి గదులు నిర్మించాలని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ప్రహరీ గోడలు నిర్మించాలని, మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టాలని, ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని, గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలు కల్పించాలని కోరుతూ అర్జీలు సమర్పించారు. ఈ అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. బాలలకు మెరుగైన భవిష్యత్తును అందించడం, హక్కులను పరిరక్షించడం, వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారం చూపడమే బాలల ప్రత్యేక ప్రజావాణి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. బాలలకు విద్య, వైద్యం, రక్షణతో పాటు సమాన అవకాశాలు కల్పించేలా సంబంధిత శాఖలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. బాలల అభిప్రాయాలకు, సమస్యలకు తగిన ప్రాధాన్యత నిస్తూ వారి అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బాలల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వ శాఖలతో పాటు సంబంధిత వ్యవస్థలన్నీ సమన్వయంతో పనిచేయాలని, వారికి సురక్షితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. బాలలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో జాప్యం చేయకుండా, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి లలితాదేవి, జిల్లా విద్యాశాఖ అధికారిణి రోహిణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి రత్నం, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ యాదగిరి, లింగం, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి...

సంగారెడ్డి బ్యూరో, నవంబర్, ప్రభాతవార్త : జిల్లాలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సంగీత ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపుకలెక్టర్ సంగీత అధ్యక్షతన రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణపై జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నవంబర్ 22 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. నవంబర్ 22వ తేదీన పోలియో బూత్‌ల ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని, నవంబర్ 23, 24 తేదీల్లో బూత్‌లకు రాని ఐదేళ్లలోపు పిల్లలను గుర్తించి ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటలవరకు పోలియో బూత్‌లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో దండోరా వేయించడంతో పాటు మైక్ ప్రచారం, ర్యాలీలు, పోస్టర్లు, బ్యానర్ల ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి లలితాదేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలితకుమారి, జిల్లా విద్యాధికారిణి రోహిణి, టీఎస్ ట్రాన్స్కో, డిఆర్‌డిఏ, ఆర్‌టిసి, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దుద్దెడ మాజీ సర్పంచ్ వెంకటేశం మృతి

కొండపాక, నవంబరు 16, ప్రభాతవార్త

దుద్దెడ మాజీ సర్పంచ్ కొంక వెంకటేశం సోమవారం మృతి చెందారు. ఈ సందర్భంగా చేనేత పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత కుటుంబం నుండి వచ్చిన కార్మికుడు, మాజీ సర్పంచ్ వెంకటేశం గ్రామానికి చేసిన సేవలను అయన గుర్తు చేశారు. అయన మృతిపట్ల గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంది వ్యక్తం చేశారు. అయన కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. అయన పదవిలో ఉన్న 5 సంవత్సరాలల్లో గ్రామానికి చేసిన సేవలు మరిచిపోలేనివని కొనియాడారు. అయన మృతికి సంతాపం ప్రకటిస్తు గ్రామంలోని పాఠశాలలను బంద్ నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొజ్జ నరేందర్, బిఆర్ఎస్ నాయకులు గోనే శ్రీనివాస్, బొజ్జ మహదేవ్, బింగి వేణు, పంతం వెంకటేశం, నరేందర్, షా

భక్తిశ్రద్ధలతో కొత్తూరులో ఛాత్ పూజ వేడుకలు



కొత్తూరు, నవంబర్16, ప్రభాతవార్త: ప్రకృతి ఆరాధనకు, సూర్యభగవానుడి ఉపాసనకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన చత్ మహాపర్వ్ వేడుకలు కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పూజ వేడుకలల్లో పాల్గొని సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ సైతం ఈ వేడుకల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. చత్ మహాపర్వ్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ప్రకృతి పట్ల కృతజ్ఞతను, సూర్యభగవానుడి పట్ల భక్తివిశ్వాసాలను చాటిచెప్పే మహోన్నత ఆధ్యాత్మిక వేడుక అని పేర్కొన్నారు. సూర్యారాధన ద్వారా ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలని ఆకాంక్షించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో, విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు సైతం చత్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం మన సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమని అన్నారు. నదులు, చెరువులు, జలాశయాల వద్ద ఘాట్‌లను అలంకరించి సూర్యోదయం, సూర్యాస్తమయ సమయాల్లో సూర్యభగవానుడికి అర్ఘ్యం సమర్పించడం ఈ పర్వదినంలోని ప్రత్యేకత అని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మాదారం నర్సింహులు గౌడ్, సోమ్లా నాయక్, జె. శ్రీనివాస్ గౌడ్, సిటీ కేబుల్ వెంకటేష్, శివ చారి, జంగగళ్ల అనిల్, శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.

పేద ప్రజలకు సిఎం సహాయనిధి వరం



కేశంపేట నవంబరు 16 ప్రభాతవార్త

నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ సహాయ నిధి ద్వారా మంజూరైన మొత్తం 4,66,500 రూపాయలు పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసాఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పేద ప్రజలకు అనారోగ్య సమస్యలుఎదురైనప్పుడు ఆర్థిక భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారుఅర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, ఏఎంసీ డైరెక్టర్ కరుణాకర్, మంగలిగూడ సర్పంచ్ నరేందర్ రెడ్డి, వేములనర్వ సర్పంచ్ సువర్ణనర్సింలు,సీనియర్ నాయకులు మల్లేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనాథ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు బీమయ్య , కిసాన్ సెల్ అధ్యక్షుడు కోదూరు రాములు, వార్డు సభ్యులు నర్సింహులు, అంజయ్య, గణేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

-ప్రభుత్వం స్థలాలు ఆక్రమిస్తే చర్యలు : తహసీల్దార్ రాములు

అత్తాపూర్ నవంబరు 16,ప్రభాతవార్త : ప్రభుత్వం స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ రాములు పేర్కొన్నారు. సోమవారం మైలార్‌దేవ్‌పల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 156లో అక్రమంగా స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన ఇంటిని రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాములు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల ఆక్రమణలు,అక్రమ నిర్మాణాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీవాణి,జీపీఓ సాంబరాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జూదం కేసులో 9 మందిపై కేసు

-- రూ.9.30,620,ఆరు మొబైల్ ఫోన్లు స్వాధీనం

చార్మినార్,నవంబరు 16 ప్రభాతవార్త :

వట్టెపల్లిలోని ఓ ఫామ్‌హౌస్‌లో మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దాడి జరిపి జూదం ఆడుతున్న ఐదు మందిని ఆదుపులోకీ తీసుకున్నారు. వారివద్ద నుంచి 9,30,620 రూపాయలు నగదు,ఆరు సెల్ ఫోన్లు, పేకాట కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ కథనం ప్రకారం.....వట్టెపల్లిలోని కెకెకె మాఘర్ ఫామ్‌హౌస్‌లో కొంత మంది గుట్టు చప్పుడు కాకుండ జూదం ఆడుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఫామ్‌హౌస్ దాడి జరిపి వారి వద్ద 9,30,620 రూపాయలు,ఆరు మొబైల్ సెల్‌ఫోన్లు,పేకాటకు సంబంధించిన కార్డులను స్వాధీనం చేసుకున్నారు.దాడి జరిగిన సమయంలో ఐదుగురు పోలీసులకు పట్టుబడ్డారు.నలుగురు తప్పించుకుని పారి పోయారు.తొమ్మిది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఫామ్ హౌస్ యజమాని ఖదీర్‌కు అతని సహచరుడు షీలా అలియాస్ సామ్ ద్వారా పది శాతం కమిషన్ చెల్లిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సాహిత్య చర్చలకు వేదికగా ఛాయా సాహిత్యోత్సవం

జూబ్లీహిల్స్, నవంబరు 16, ప్రభాతవార్త:

భిన్న భాషలు, సంస్కృ తులు, సాహిత్య సంప్రదా యాల మధ్య వారధి గా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో రెం డు రోజుల పాటు నిర్వహిం చిన ఛాయా సాహిత్యోత్స వం ఆదివారం ఘనంగా ము గిసింది. తెలుగు సాహిత్యా నికి జాతీయ, అంతర్జాతీయ సాహిత్యం తో అనుసంధానం కల్పించే లక్ష్యంతో నిర్వహించిన ఈ ఉత్సవంలో దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాలకు చెందిన సుమారు 2 వేల మంది రచయితలు, కవులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు. తొలిరోజు బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ మాట్లాడుతూ పాన్ ఇండియా సినిమా కాన్సెప్ట్ పెద్ద స్కామ్ అని, భారీ బడ్జెట్ సినిమాలు చిన్న చిత్రాల మనుగడకు ముప్పుగా మారుతున్నాయని అభిప్రాయపడ్డారు. సాహిత్యం మనిషిని సజీవంగా నిలుపుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. రెండో రోజు సోనియా గాంధీ పుస్తకం నేపథ్యంలో రాజ కీయాలు, సామాజిక అనుబంధాలు, పితృస్వామ్యంపై స్త్రీవాద ప్రతిఘ టన, సాహిత్యం -సినిమా సంబంధాలు తదితర అంశాలపై చర్చలు జరిగాయి. సినీ నటుడు తిరువీర్, నటి రోహిణి, టీపీసీసీ ఉపాధ్యక్ష రాలు కోట నీలిమ తదిత రులు పాల్గొన్నారు. రెండు రోజుల్లో పలు పుస్తకాలను ఆవిష్కరించగా, పుస్తక ప్రదర్శన, ఫ్లీ బజార్ ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచాయి. నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన వివేక్ లంకమలను సత్కరించారు. వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి, ఉత్సవ డైరెక్టర్ కె. శ్రీనివాస్, నిర్వాహకులు పాల్గొన్నారు.

2027 జపాన్‌లో జరగనున్న మాస్టర్ గేమ్స్ వెపన్ షూటింగ్‌కు ఏఎస్సై శ్యామల

బేగంపేట నవంబరు 16,ప్రభాతవార్త

2027లో జపాన్ లో జరగనున్న మాస్టర్ గేమ్స్ వెపన్ షూటింగ్‌లో పాల్గొనేందుకు బేగంపేట ట్రాఫిక్ ఏఎస్సై శ్యామలకు డీజీపీ సీ.వీ.ఆనంద్,మల్కాజ్ గిరి సీపీ బి. సుమతిల నుంచి ప్రోత్సాహం లభించినట్లు శ్యామల తెలియజేసింది.వి. శ్యామల ఏఎస్సైగా ఒక వైపు విధులు నిర్వర్తిస్తూనే మరో వైపు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఇంకో వైపు వివిధ క్రీడల్లో పాల్గొని తన సత్తా చాటుతుంది.జాతీయ స్థాయి క్రీడల్లో సైతం పతకాలు సాధించింది.ఆమె వివిధ రకాల పోటీల్లో పాల్గొని ఇప్పటి వరకు సుమారు 63 (బంగారు, వెండి,రజత) పతకాలను,వివిధ సర్టిఫికెట్లను సాధించింది.7జాతీయ స్థాయి అవార్డులు,రెండు డాక్టరేట్లు సైతం సాధించింది.2027సంవత్సరంలో జపాన్ లో జరగనున్న మాస్టర్ గేమ్స్ వెపన్ షూటింగ్‌లో పాల్గొనేందుకు తనకు ఆర్థిక పరిస్థితులు అడ్డుగా మారడంతో గతంలో డీజీపీ ఆనంద్‌ను కల్సి తన పరిస్థితిని వివరించడంతో స్పందించిన డీజీపీ వాల్టర్ 0.2వెపన్‌ను అందించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానంటూ ఆయన హామీ ఇచ్చి ప్రోత్సహించారని, ఇటీవల మల్కాజ్ గిరి సీపీ బడుగుల సుమతి ని కల్సి తనకు వచ్చిన మెడల్స్‌తో పాటు నంది అవార్డును సైతం చూపించి సీపీ చేతుల మీదుగా నందీ అవార్డును



మల్కాజ్ గిరి సీపీ సుమతి చేతుల మీదుగా నంది అవార్డును అందుకుంటున్న ఏఎస్సై శ్యామల.

అందుకున్నానని,ఇది తనకు ఎంతో సంతోషాన్ని, ప్రోత్సాహాన్ని అందించినట్లైందని శ్యామల తెలియజేసారు.ఈ సందర్భంగా సీపీ సుమతి తనను సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు జపాన్‌లో జరగనున్న మాస్టర్ గేమ్స్ వెపన్ షూటింగ్ లో పాల్గొనేందుకు తన వంతు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చి ప్రోత్సహించినట్లు శ్యామల తెలియజేసారు.తనకు అన్ని విధాలుగా డీజీపీ,సీపీలు సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు.భవిష్యత్‌లో మరిన్ని పోటీల్లో పాల్గొని మరిన్ని పతకాలు సాధిస్తానని,శ్యామల ఆశాభావం వ్యక్తం చేసారు.తనకు డీజీపీ,సీపీలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేసారు.

గిరిజనుల మధ్య విద్వేషాలు సృష్టించే రాజకీయాలకు స్వస్తి చెప్పాలి : మోతిలాల్ నాయక్

హైదరాబాద్, నవంబర్ 16,ప్రభాతవార్త:

రాష్ట్రంలో గిరిజనుల మధ్యవిద్వేషాలు సృష్టించే రాజకీయాలకు స్వస్తిచెప్పాలని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొర్ర మోతిలాల్ నాయక్ అన్నారు. ఈమేరకు సోమవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆదివాసీ నాయకుడు మైపత్ అరుణ్ కుమార్ లంబాడీలను తొలగించాలనే అంశంతో లక్ష మందితో డిసెంబర్ 9న చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారని అదేవిధంగా బంజారా జాతికి చెందిన సంజీవ్ నాయక్ లంబాడీలను ఎలా తొలగిస్తారని ప్రశ్నిస్తూ, ఐదు లక్షల మందితో హైదరాబాద్‌లో సభ నిర్వహిస్తామని ప్రకటించారని ఆదివాసికి సంబంధించిన చెంచు రామకృష్ణ చలో మానుకోట డిసెంబర్ 9 న ప్రకటించడంతో గిరిజన సమాజంలో ఆందోళనకు కారణమవుతున్నాయన్నారు.గిరిజనుల మధ్య ఐక్యతను కాపాడాల్సిన నాయకులు, రాజకీయ స్వలాభం కోసం ప్రజలను ఒకరికి వ్యతిరేకంగా మరొకరిని నిలబెట్టడం ఎంతవరకు సమంజసం



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మోతిలాల్‌నాయక్, అరుణ్‌నాయక్ తదితరులు

అని ప్రశ్నించారు. బంజారా జాతి ఆత్మగౌరవాన్ని ఎవరూ తక్కువ చేసి మాట్లాడటానికి మేము అంగీకరించమని అదేవిధంగా ఆదివాసీ గిరిజనుల హక్కులను కూడా తాము గౌరవిస్తామన్నారు. తమ పోరాటం ఏ గిరిజన తెగకు వ్యతిరేకంగా కాదని గిరిజనుల మధ్య విద్వేషాలు సృష్టించే రాజకీయాలకు వ్యతిరేకంగా జరుగుతుందన్నారు. బంజారా దైవం సేవాలాల్ మహారాజ్‌ను కించపరిచేవిధంగా మాట్లాడిన మైపత్ అరుణ్ కుమార్ వెంటనే క్షమాపణ చెప్పాలని లేకుంటే ఆ సభను అడ్డుకుంటాం అని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు బాబూ,రాజేష్‌నాయక్, వినోద్‌నాయక్, రవినాయక్, రాందాస్ నాయక్, రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వర సహిత అన్నపూర్ణేశ్వరి ఆలయ నిర్మాణానికి విరాళం



వడ్డేపల్లికి విరాళం అందజేస్తున్న రావు కార్తీక్ రావు

కెపిహెచ్‌బి కాలనీ నవంబర్ 16, ప్రభాతవార్త

కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత అన్నపూర్ణేశ్వరి అమ్మ వారి ఆలయ నిర్మాణం సందర్భంగా కూకట్‌పల్లికి చెందిన రావు కార్తీక్ రావు స్వామి, అరుణ్ గురు స్వామి సమక్షంలో ఆలయ నిర్మాణానికి సహాయార్థంగా ఒక లక్ష పదకొండు వేల నూట పదకొండు రూపాయలు విరాళంగా ఆలయ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కి అందజేశారు.భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే ఆలయాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం ఎంతో అభినందనీయమని పవిత్రమైన ఈ ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చి ఉదారంగా విరాళం అందించిన రావు కార్తీక్ రావు స్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ దైవకార్యంలో భాగస్వాములవుతూ సమాజానికి ఆధ్యాత్మిక సేవ చేయడం గొప్ప విషయమని భక్తులందరి సహకారంతో ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు.

భక్తులందరిపై భోళాశంకరుడి ఆశీస్సులు ఉండాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



రాజరాజేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కొంపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కొంపల్లి సర్కిల్ పరిధిలోని జయభేరి పార్క్‌లో ఉన్న శ్రీ అన్నపూర్ణ రాజరాజేశ్వర స్వామి దేవాలయం పంచమ వార్షికోత్సవ మహోత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ ఎల్బీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ కార్తీక మాసం అత్యంత పవిత్రమైనదని, ఈ మాసంలో రాజరాజేశ్వర స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని పూజలు నిర్వహించడం ఎంతో విశిష్టమైనదన్నారు. భోళాశంకరుడైన రాజరాజేశ్వర స్వామి దివ్య అనుగ్రహాలు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఆలయ పంచమ వార్షికోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మధుసూదన్‌రావు, గోపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, దుర్గారావు, సాయిబాబా, రాజా వెంకటిరెడ్డి, సురేందర్‌రెడ్డి, బిరాదర్, నరేష్‌కుమార్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, సాయిబాబా రాజు, మాజీ వైస్‌చైర్మన్ రవీందర్‌రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, నాయకులు పందిరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మండల పూజ మహోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్‌యాదవ్

జూబ్లీహిల్స్, నవంబరు 16, ప్రభాతవార్త:

శ్రీనగర్‌కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలోని అయ్యప్ప స్వామి దేవాలయ మండల పూజ మహోత్సవాలను సోమవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ తన సతీమణి వర్ష యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. డిసెంబరు 27 వరకు ఈ మండల పూజలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో 41 రోజులపాటు సువర్ణభూమి దేవలపర్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని సైతం ఆయన ప్రారంభించారు. దాదాపు పాతికేళ్లుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సువర్ణభూమి దేవలపర్స్ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములకు ఎమ్మెల్యే దగ్గరుండి వంటలు వడ్డించారు. ఆలయ ఈఓ శ్రీనివాస శర్మ మాట్లాడుతూ మండల పూజమహోత్సవంలో భాగంగా ప్రతి రోజు మహాగణపతి హోమం, పచామృతంతో అభిషేకం, అర్చన, మహాహారతి, స్వాములకు బిక్ష, పడిపూజ, భజన, హరివారాసనం, అల్పాహార వితరణ ఉంటాయన్నారు. డిసెంబరు 6న 108 కలశాలతో అష్టోత్తర కలశాలతో అభిషేకం, 13న గజారోహణ మహోత్సవం, 27న మహాపూర్ణాహుతి, లక్షపుష్పార్చన ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ సిపిరి అర్జున్ యాదవ్, అయ్యప్పస్వామి దేవాలయ ప్రధానార్చకులు శ్రీనివాస్ గురుస్వామి, హర్జిత్‌కౌర్, నర్సింగ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

: బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్



చేయూత పథకం కింద మంజూరైన పెన్షన్ల ప్రొసిడింగ్ ఆర్డర్ కాఫీలను అందజేస్తున్న బహదూర్‌పుర నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్

చార్మినార్,నవంబరు 16 ప్రభాతవార్త :

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బహదూర్‌పుర నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ అన్నారు.జూ పార్కు ఎదురుగా ఉన్న ఖాజా ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో చేయూత పథకం కింద మంజూరైన పెన్షన్ల ప్రొసెడింగ్ ఆర్డర్ కాఫీలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంద జేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.బహదూర్‌పురమండలంపరిధిలోని బహదూర్‌పుర నియోజకవర్గానికి 3941 మందికి,చార్మినార్ నియోజకవర్గంలో 1886 మందికి పెన్షన్లు మంజూరు అయ్యాయి.300మంది లబ్ధిదారులకు పెన్షన్ల ప్రొసిడింగ్ ఆర్డర్ల కాఫీలను అందజేశారు.బహదూర్‌పుర నియోజకవర్గానికి వికలాంగుల పెన్షన్లు 638,వితంతు పెన్షన్లు 2790,సింగిల్ ఉమెన్ మ్యారిడ్ పెన్షన్లు 96,చార్మినార్ నియోజక వర్గానికి వికలాంగుల పెన్షన్లు 302,వితంతు పెన్షన్లు 1340,సింగిల్ ఉమెన్ మ్యారిడ్ పెన్షన్లు 163, అన్ మ్యారిడ్ పెన్షన్లు 81 మంజూరు అయ్యాయని బహదూర్‌పుర మండలం తహసీల్దార్ బాల శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లోకల్ బాడి అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు ఎంఎ గఫార్,హుస్సేన్ పాషా,రెవెన్యూ అధికారులు,సిపాటు పలువురు పాల్గొన్నారు.బహదూర్‌పుర మండలం పరిధిలో 5827 మందికి చేయూత పథకం కింద పెన్షన్లు మంజూరు అయ్యాయి.

లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, నవంబర్ 16 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో చేయూత కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియను శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ సోమవారం ప్రారంభించారు. సీతాఫలమండీ లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కొత్త పించనుదారులకు మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ 2014 సంవత్సరానికి ముందు కాలంలో తొలుత సికింద్రాబాద్ నియోజకవర్గంలో చాలీచాలని పింఛన్ల డబ్బులకు కార్యాలయాల చుట్టు తిరుగుతూ దళారీలను ప్రజలు ఆశ్రయిస్తున్నట్లు గుర్తించి తాను ఎం ఎల్ ఏ గా ఎన్నికైన వెంటనే సీతాఫలమండీ లో ఎం ఎల్ ఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, నిత్యం ప్రజలకు అందుబాటులో కార్యాలయం నిలిచేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దాంతో తొలుత 2017 నాటికి సికింద్రాబాద్ పరిధిలో అన్ని రీతులకు చెందిన ఆసరా పించను దారుల సంఖ్య 15,444 కు చేరుకోగా వారిలో సుమారు 7 వేల మంది వితంతువులు, 2 వేల మంది వికలాంగులు ఉన్నారని తెలిపారు. క్రమంగా



అర్హుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తన కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు జరిపి ప్రభుత్వ అధికారుల కార్యాలయాల చుట్టూ దరఖాస్తుదారులు చెప్పుల రిగేలా తిరగాల్సిన అగత్యాన్ని నివారించామని తెలిపారు. పించనర్ల సంఖ్య సుమారు 23 వేలకు తాజాగా చేరిందని తెలిపారు. అర్హులైన అందరికి పించన్లు అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెంచిన మొత్తాల్లో పించను డబ్బులు ప్రతి నేలా ఒకటో తేదిన అందించాలని పద్మారావు గౌడ్ మారేడుపల్లి తాసీల్దార్ అసమదుల్లా ఖాన్ , ముషీరాబాద్ తాసీల్దార్ అప్పిక్కట్ల చందన రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,నవంబర్ 16 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సోమవారం బాలంరాయి లీప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజా పాలనలో అర్హులైన ప్రతి పేదవారి సంక్షేమానికి పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సహాయం కాదని, ప్రతి లబ్ధిదారునికి ఆత్మగౌరవం, ఆర్థిక భరోసా అన్నారు.హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేయూత పెన్షన్ల పంపిణీలో అర్హులైన లబ్ధిదారులకు త్వరలో వారి వారి ఖాతాల్లో పెన్షన్లు జమ అవుతాయన్నారు. ప్రస్తుతం వితంతు,ఒంటరి మహిళ, వికలాంగులకు చేయూత పత్రాలను అందజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా దాదాపు 1,500 మందికి చేయూత పెన్షన్



ప్రసంగిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,చిత్రంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల,బానుక నర్మద,ఆర్.డి.సాయిరామ్ తదితరులు

మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. సికింద్రాబాద్ ఆర్.డి.ఓ.సాయిరాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద, తహశీల్దార్లు భిక్షపతి (తిరుమలగిరి),పాండు నాయక్ (సికింద్రాబాద్)లతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర ప్రజారోగ్య అదనపు సంచాలకులు డాక్టర్ పద్మజ

నార్సింగి, నవంబర్ 16 ప్రభాతవార్త : దోమల కాటు వలన వచ్చే విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకుల కార్యాలయపు అదనపు సంచాలకులు డాక్టర్ పద్మజ పేర్కొన్నారు. సోమవారం నార్సింగి గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో దోమల వలన వచ్చే మలేరియా, డెంగ్యూ, లింఫాటిక్ ఫైలేరియాసిస్ నివారణ, నియంత్రణ చర్యలపై ప్రత్యేక సమీక్షా సమావేశంను నిర్వహించారు. దోమల కాటు వలన వచ్చే వ్యాధుల ముందస్తు గుర్తింపు, నిరంతర నిఘా, సకాలంలో నివారణ చర్యలు వంటి అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మజ మాట్లాడుతూ దోమల కాటు వలన వచ్చే విష జ్వరాలతో బాధ పడుతున్న వారిని గుర్తించేందుకు మీ ఇళ్లకు వచ్చే ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని సూచించారు. విష జ్వరాలతో బాధ పడే వారి రక్త నమూనాలు సేకరించాలని, దోమల లార్వా వృద్ధి చెందకుండా నిరంతర యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించాలని, వ్యాధులు వేగంగా విస్తరిస్తున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రతీ శుక్రవారం డ



విజేతలకు కప్ అందజేస్తున్న సైదులు

జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థుల అద్భుత ప్రతిభ

-మూడు విభాగాల్లో ఛాంపియన్‌షిప్‌లు కైవసం

వర్గల్, నవంబరు 16, ప్రభాతవార్త: ముత్తంగిలోని ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్ బాలికల విద్యాసంస్థలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో జగదేవ్‌పూర్, వర్గల్ ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగురవేశారు. ఈ పోటీల్లో అండర్-14 విభాగంలో వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను, అండర్-17, అండర్-19 విభాగాల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లను కైవసం చేసుకుని విద్యార్థులు తమ ప్రతిభకను చాటుకున్నారు. జిల్లాస్థాయి క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్ ఇఐఎస్ సెక్రటరీ సైదులు విజేతలకు కప్‌ను అందజేసి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దు


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ సారిక యాదగిరి

వర్గల్, నవంబరు 16, ప్రభాతవార్త : రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని నాచారం గ్రామ సర్పంచ్ సారిక యాదగిరి అన్నారు. సోమవారం గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సారిక యాదగిరి మాట్లాడుతూ గ్రామంలోని రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బాదె వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్, నాచారం దేవస్థాన మాజీ డైరెక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు

డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి


ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న డిసిసిబి చైర్మన్ దేవేందర్‌రెడ్డి

కొండపాక, నవంబరు 16, ప్రభాతవార్త : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొండపాకతో పాటు, వెలికట్ట, దుద్దెడ, దమ్మక్కపల్లి, సిర్స నగండ్ల, మర్పడ్గ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంబించి మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఏర్ర నర్సింలు, ఎఎంసి డైరెక్టర్లు కృష్ణమూర్తి, సురేందర్, నాయకులు కనకరాములు, ప్రణీత్‌రెడ్డి, జంజీరపు నర్సింలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు, అయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రామాలయం రథశాల నిర్మాణానికి భూమి పూజ...

కొండపాక, నవంబరు 16, ప్రభాతవార్త : సోమవారం కొండపాకలోని సీతారాముల అలయ రథశాల నిర్మాణానికి రామాలయం చైర్మన్, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ అయలం రథశాల నిర్మాణానికి అయ్యే ఖర్చులను సొంత నిధులతో పనులు పూర్తి చేయిస్తానని తెలిపారు. ఈ నెల 17వ తేది నుండే నిర్మాణ పనులను ప్రారంభించి త్వరగా పూర్త చేయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రామాలయం డైరెక్టర్‌లు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ


ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న నాగరాజమ్మ తదితరులు

సిద్దిపేట అర్బన్,నవంబరు 16,ప్రభాతవార్త : ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి తీసుకున్న చర్యల వివరాలను రికార్డు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 165 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధశాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మూవి ఆర్ట్స్ అసోసియేషన్‌లో సిద్దిపేట వాసికి సభ్యత్వం

సిద్దిపేట అర్బన్,నవంబరు 16, ప్రభాతవార్త : జిల్లా కేంద్రానికి చెందిన పల్లె నిషన్‌కు మూవి ఆర్ట్స్ అసోసియేషన్(మా) అధ్యక్షులు మంచు విష్ణు ఇటీవల హైదారాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మా సభ్యత నమోదు కార్డును అందజేశారు. ఈ సందర్భంగా సినీనటుడు పల్లె నిషత్ మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రాంత నటినటులకు సినిరంగంలో అవకాశాలు లభిస్తున్నాయన్నారు.ఇప్పటీ వరకు 7 సినీమాల్లో నటించానని భవిష్యత్‌లో మరిన్ని సినిమాలలో నటించి సిద్దిపేట గౌరవాన్ని కాపాడుతానని తెలిపారు.


మా అధ్యక్షుడు మంచు విష్ణు నుంచి సభ్యత్వ కార్డు అందుకుంటున్న పల్లె నిషన్

విద్య, వైద్యం, సామాజిక భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ


మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 16 ప్రభాతవార్త

సమాజంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడం, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సోమవారం సంగారెడ్డి ఎక్స్‌రోడ్‌లోని పిఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సంగారెడ్డి నియోజకవర్గ స్థాయి నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలతోపాటు కంది, కొండాపూర్, సదాశివపేట, సంగారెడ్డి మండలాలకు చెందిన నూతన పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 4.50 లక్షల చేయూత పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో 18,591 నూతన పింఛన్లు మంజూరు కాగా, సంగారెడ్డి నియోజకవర్గంలో 3,917 మందికి పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత కార్మికులకు చేయూత పింఛన్లు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు గౌరవప్రదమైన జీవనానికి అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ఈ నెల 19వ తేదీన పింఛన్ నగదు జమ చేయనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం మరింత బలోపేతం కావాలన్నా, సమాజంలో జవాబుదారీతనం పెరగాలన్నా ప్రతి పౌరుడికి విద్య ఎంతో అవసరమని మంత్రి అన్నారు. సంగారెడ్డి వైద్య కళాశాలకు 18 పీజీ సీట్లు మంజూరయ్యాయని, సంగారెడ్డి, అందోల్ ప్రాంతాల్లో నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలోని ప్రజలకు అవసరమైన వైద్య చికిత్సల్లో 90 శాతం వరకు జిల్లా పరిధిలోనే అందుబాటులోకి తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 5వేల ఇళ్లను కేటాయించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజీఐసీ మాజీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సంగారెడ్డి, సదాశివపేట మున్సిపల్ చైర్‌పర్సన్లు కూన వనిత, అంజమ్మ, అదనపు కలెక్టర్ పాండు, ఆర్డీవో రాజేందర్, డీఆర్‌డీఏ ఏపీడీ సూర్యారావు, సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సదాశివపేట మున్సిపల్ కమిషనర్, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, నూతన పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



డప్పులతో నిరసన ప్రదర్శన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


ఎంఆర్‌పిఎస్, మాల జెఎసి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

సిద్దిపేట అర్బన్,నవంబరు 16, ప్రభాతవార్త : ఎమ్మార్పీఎస్ మాదిగ మాల జెఎసి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ సర్కిల్ నుంచి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చౌరస్తా వరకు డప్పులతో నిరసన ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గత సెప్టెంబరు నెలలో అసెంబ్లీ సమావేశాల సమయంలో నిరసన తెలుపటానికి అసెంబ్లీకి వస్తున్న ప్రతిపక్ష సభ్యులకు పోలీసులకు గొడవ జరిగిన సంఘటనలో అసెంబ్లీ స్పీకర్‌ను బూతులు తిట్టిన విషయంతో పాటు మాజీ సిఎం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ మీద దళితులు నిరసన(చావు డప్పు) కొట్టిన సంఘటనలో దళితులు నడిచినందున మైల పడిందని పసుపు నీళ్లతో బిఆర్ఎస్ శ్రేణులు శుద్ధి చేసిన సంఘటనలపై నిరసన వ్యక్తం చేశారు. దళితులను బిఆర్ఎస్ పార్టీ అవమానం చేసిన సంఘటన మీద క్షమాపణ చెప్పనందుకు కెసిఆర్‌కు జన్మనిచ్చిన గడ్డ సిద్దిపేటలో వెయ్యి డప్పులతో నిరసన డప్పుల గర్జన నిర్వహించినట్లు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దేవుని సతీష్ మాదిగ, పెద్దమాతరి బాబు మాదిగలు తెలిపారు.ఈ నెల 30లోగా కెసిఆర్,కెటిఆర్,హరీష్‌రావులు క్షమాపణ చెప్పకపోతే నంది నగర్‌లోని కెసిఆర్ కెటిఆర్ ఇంటి ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రొమాల బాబు,మంకాల రాంచంద్రం,బాకూరు అశోక్, విజయ్, రాజు, శ్యాంసుందర్, భాను,థామస్,రామచంద్రం, బాలనర్సు,చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్లపై ధాన్యం పోయకుండా అవగాహన కల్పించాలి

కొండపాక, నవంబరు 16, ప్రభాతవార్త : ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతోమంది మృతి చెందిన సంఘటలున్నాయి. రైతులకు పోలీసులు, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా అవగాహన సదస్సులు నిర్వహించి రోడ్ల మీద ధాన్యం అరబోయటంవల్ల జరుగుతున్న నష్టాన్ని, ప్రమాదాలను వారికి వివరించాల్సిన అవసరం ఉంది. రైతులు వండించిన ధాన్యాన్ని మ్యాచర్ రావడానికి పగలంతా రోడ్లపై అరబోసి రాత్రి సమయాల్లో వర్షాలు వసై తడవకుండా కుప్పలుగా చేసి వాటిపై నల్లని పాలిథిన్ కవర్లు కప్పుతారు. ధాన్యంపై నుండి కవర్లు ఎగిరిపోకుండా బరువులుగా రాళ్లను పెడతారు. రాత్రి వేళల్లో ఆదారుల గుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు ధాన్యం కుప్పలపైఉన్న నల్లని పాలిథిన్ కవర్లు చీకట్లో కనిపించక పోవడంతో వాటిని గమనించకుండా వాహనాలు ధాన్యం కుప్పలపైకి వెళ్లి అక్కడ ఉన్న రాళ్ల తగిలి వాహనాలు అదుపు తప్పి పడిపోయి ఎంతో మంది ప్రమాదాల బారినపడి మృతి చెందిన సందర్భాలున్నాయి. అధికారులు రోడ్లపై ధాన్యం అరబోయకుండా రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ధాన్యం అందిన తర్వాత రోజులు వారాల తరబడి కొనుగోలు చేయకుండా వెంట వెంటనే కొనుగోలు చేసినట్లయితే కొంత వరకు ప్రమాదాలను అరికట్టవచ్చు. అంతే కాకుండా ప్రభుత్వం ప్రతి గ్రామంలో రైతులు పండించిన ధాన్యాన్ని అరబోసుకొవడానికి కళ్లలకు భూములను కేటాయించాల్సిన అవసరం కూడా ఉంది. పోలీసులు చొరవ తీసుకుని రైతులకు అవగాహన కల్పించినట్లయితే ప్రజల ప్రాణాలను కాపాడివారవుతారు. తప్పని సరిగా రోడ్లమీద ధాన్యాం అరబోయాల్సిన పరిస్థితులు నెలకొంటే రైతుల ధాన్యం కుప్పల వద్ద తీసుకొవాల్సిన జాగ్రత్తలను వివరించాల్సి ఉంది.


కొండపాకలో రోడ్లపై అరబోసిన ధాన్యం


పాదయాత్రగా వచ్చిన బృందాన్ని సన్మానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

-మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మర్కుక్, నవంబరు 16, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు, మహిళలు, విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా మునుగోడు, నకిరేకల్, నాగార్జునసాగర్, ఆలేరు, తుంగతుర్తి నియోజకవర్గాల నుండి పాదయాత్రగా వచ్చిన 30 మంది బృందానికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు రేవంత్‌రెడ్డి పీడ వదలాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కరువు రాష్ట్రంగా మారిందని, కరెంటు, సాగునీరు లేక పంటలు పండకుండా ఎడారిని తలపిస్తుందన్నారు. రైతులు పంటల కోసం పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ పల్లెకు, ఏ వీధికి వెళ్లినా, ఏ వ్యక్తిని కదిలించినా కెసిఆర్‌ను గుర్తుచేసుకుంటున్నారని, కెసిఆర్ అందించిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని, మూడు సంవత్సరాల కాలంలో రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో శివారువెంకటాపూర్ సర్పంచ్ కనకయ్య, నాయకులు అహ్మద్, మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది

భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్

జహీరాబాద్ నవంబరు 16 ప్రభాతవార్త : సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ అన్నారు. సోమవారంజాతీయ జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా భీమ్ ఆర్మీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని భీమ్ ఆర్మీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సిద్ధి రావణ్ జర్నలిస్టులు ఎల్లప్పుడూ ప్రజలకు ప్రజాప్రతినిధులకు సారథిగా ఉంటూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. సమాజంలో అట్టడుగులో ఉన్న అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక చైతన్యంతో అహర్నిశలు ప్రజల గొంతుకై పోరాడుటకు భీమ్ ఆర్మీ పనిచేస్తుందని తెలిపారు. పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ నిత్యం సమాజ శ్రేయస్సు కై పనిచేస్తున్న జర్నలిస్టులను సిద్దు రావణ్ సన్మానించడం అభినందనీయం అని అన్నారు.అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా విచ్చేసిన జర్నలిస్టులను సిద్దు రావడం శాలువా మేమెంటో, ప్రశంసపత్రంతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ధనుంజయ్, భీమ్ ఆర్మీ టౌన్ ప్రెసిడెంట్ అలీ,నరసింహులు, బాలరాజు, రాచన్న అనంతరం బలరాం అలీ మహేష్ అరుణ్ రఫీ కయ్యూం, విజయ్ అనంతరం రాములు శంకర్ జహీరాబాద్ పట్టణ విలేకరులతోపాటు నీయోజక వర్గంలోని అన్ని మండలాల విలేకరులు ,తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీకమాస శోభ

వెల్దుర్తి, నవంబరు 16. ప్రభాతవార్త : మండలంలోని బస్వాపూర్‌లోగల భ్రమరాంబ సహిత మల్లికార్జునస్వామి దేవాలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రారంభం నుండి మహిళలు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలతోపాటు దీపారాధనలు చేస్తున్నారు. అందులో భాగంగా కార్తీక మాస మూర్తి సోమవారం కావడంతో భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తులు మహిళలు విశేషంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దీపారాధనతో అలరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించి ముక్కులను తీర్చుకున్నారు.


మాట్లాడుతున్న ఆరె కిశోర్


మాలల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి

హుస్నాబాద్ రూరల్, నవంబరు 16, ప్రభాతవార్త : జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో మాలల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉద్యమించాలని ఆ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరె కిశోర్ పిలుపునిచ్చారు. సోమవారం హుస్నాబాద్‌లో జాతీయ మాల మహానాడు సిద్దిపేట జిల్లా నూతన కమిటీ ఏర్పాటు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరె కిశోర్ మాట్లాడుతూ ఈ నెల 23న రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగే సిద్దిపేట జిల్లా నూతన కమిటీ ఏర్పాటు సమావేశానికి హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి మాల కుల బాంధవులు, నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు నేతృత్వంలో పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. గ్రామాలు, మండలాల వారీగా నూతన కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతంచేయాలన్నారు. రోస్టర్ విధానంలో మాలలకు జరుగుతున్న అన్యాయంతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మీడియా సెల్ ఇన్‌చార్జి జాల శ్రీనివాస్, జై భీమ్ సైనిక్ దళ్ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు దుంద్ర సుమన్, మండల నాయకులు సుంకే రమేష్, వెన్న సారయ్య, బత్తుల మల్లయ్య, బాలకృష్ణ, చిగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరాశ్రయులకు రగ్గుల పంపిణీ

కొండపాక, నవంబరు 16, ప్రభాతవార్త : గ్రామంలో దుబ్బుల కిష్టయ్య, దేవయ్యలకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతుల ప్రశాంత్ తనవంతు సహాయాన్ని అందించారు. వీరికి బట్టలులేక చలికి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఆయన రగ్గులను అందించి వారిని చలిబారి నుండి కాపాడాడు. గ్రామస్తులు మంచి మనస్సున్న మనిషి, సహృదయుడు అపదలో ఉన్న వారిని అదుకొనే వ్యక్తి అని కోనియాడారు.

చేయూత పెన్షన్ పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చేయూత పెన్షన్ పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

బెజ్జంకి, నవంబరు 16, ప్రభాతవార్త : ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బెజ్జంకిలోని పీఏసీఎస్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. అర్హులందరికీ పెన్షన్లు అందించడంతో పాటు కుల, వర్గ భేదాలు లేకుండా రాష్ట్ర ప్రజలందరికీ అండగా ఇందిరమ్మ బీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. పేదలు, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అనంతరం మణికంఠ కాటన్ మిల్‌లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్,ఎంపిడివో ప్రవీణ్, సర్పంచ్‌లు, పిఏసిఎస్, ఎఎంసి పాలకవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభపై ఎమ్మెల్యే అసంతృప్తి

బెజ్జంకి కేజీబీవీలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి పలు సాధారణ ప్రశ్నలు అడగగా వారు సమాధానాలు చెప్పడంలో తడబడడంతో బోధనా సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు చీరల పంపిణీ

బెజ్జంకి, నవంబరు 16, ప్రభాతవార్త : మండల పరిధిలోని బేగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉపాధ్యాయుడు పుల్యూరి ప్రభాకర్ తన సేవాభావం, ఉదారతను చాటుకున్నారు. సోమవారం పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు చీరలను,నృత్యకళ ప్రదర్శనతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం గోపి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

సిద్దిపేట రూరల్(చేర్యాల), నవంబరు 16, ప్రభాతవార్త : చేర్యాల పట్టణంలోని 1వ వార్డుకు చెందిన మిట్టపల్లి నారాయణరెడ్డి మరణించిన విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. దీంతో ఎమ్మెల్యే అందించిన ఆర్థిక సహాయాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణబాల నర్సయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకుగారి స్వరూపరాణి శ్రీధర్‌రెడ్డి చేతుల మీదగా అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పూర్మ వెంకటరెడ్డి, బురగోని తిరుపతిగౌడ్, మంచాల కొండయ్య, ఔచర్ల కిష్టయ్య, కుటుంబీకులు మిట్టపల్లి నర్సిరెడ్డి, మిట్టపల్లి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ధూళిమిట్ట మండలంలో 201 మందికి కొత్త పింఛన్లు

ధూళిమిట్ట, నవంబరు 16, ప్రభాతవార్త :

మండల పరిధిలో 201 మందికి కొత్తగా చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. మంజూరు ఉత్తర్వుల పత్రాలను ఈనెల 17న ఎంపిడివో కార్యాలయంలో పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడివో కార్యాలయ సూపరింటెండెంట్ వంశీ తెలిపారు.ఈమేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చేర్యాలలోని రేణుక గార్డెన్స్‌లో సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వితంతువులకు 114, దివ్యాంగులకు 31, గీత కార్మికులకు 28, ఒంటరి మహిళలకు 19, చేనేత కార్మికులకు 8,ఒంటరి అవివాహిత మహిళ కు ఒక పింఛన్ మంజూరు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అధికారులు హాజరవుతారని తెలిపారు. మండల పరిధి లోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు హాజరు కావాలన్నారు.

పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి : డిఎస్పి

నర్సాపూర్, నవంబరు 16, ప్రభాతవార్త : పెండింగ్ కేసులను త్వరగా దర్యాప్తు చేసి పరిష్కరించాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ పోలీస్ అధికారులను ఆదేశించారు.ఆదివారం తూప్రాన్ డీఎస్పీ నర్సాపూర్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.సందర్భ



మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజచేస్తున్న నగేష్‌శెట్కార్

మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శ్రీకారం

మనూర్, నవంబరు 16, ప్రభాతవార్త: మండల పరిధిలోని కమలాపూర్‌లో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శెట్కార్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి భవన నిర్మాణానికి సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నగేష్‌కుమార్ శెట్కార్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం పలు పనులు చేపడుతోందన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేయడంతో పాటు మహిళల స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఉప సరనంచ్ వెంకటరావు, గ్రామ ప్రముఖులు దత్తురెడ్డి, అరవింద్‌రెడ్డి, దస్తరెడ్డి, రవి నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ మైతాబ్, యాదవ్‌రావు, మరిదీరాయ్, విఠల్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

మనూర్-మైకోడ్ రహదారిపై వంతెన నిర్మించాలి



ప్రజావాణిలో దరఖాస్తు అందచేస్తున్న సర్పంచ్ కర్ణం కృష్ణ

మనూర్, నవంబరు 16, ప్రభాతవార్త: మనూర్-మైకోడ్ గ్రామాల మధ్య ఉన్న రహదారిపై ప్రమాదకరంగా ఉన్న వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మించాలని సర్పంచ్ కర్ణం కృష్ణ జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కర్ణం కృష్ణ మాట్లాడుతూ రహదారిపై ప్రమాదకరంగా ఉన్న వంతెన గుండా ప్రయాణించేందుకు ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారని, ప్రాణ నష్టం జరగకముందే నిధులు మంజూరు చేసి వంతెనను నిర్మించాలని వినతి చేశారు. గతంలో మైకోడ్ గ్రామానికి చెందిన యువకుడు ఇదే రహదారి పక్కలో ఉన్న బావిలో పడి మృతి చెందినట్లు గుర్తు చేశారు. అధికారులు స్పందించి నూతన వంతెనను నిర్మించాలని వినతి చేశారు.

కెసిఆర్ మళ్లీ సిఎం కావాలని వనదుర్గమ్మకు పూజలు



ఏడుపాయల కమాన్ వద్ద పాదయాత్రగా ఎర్రవల్లి వెళుతున్న నాయకులు

పాపన్నపేట, నవంబరు 16, ప్రభాతవార్త: తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని, కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షి స్తూ సోమవారం ఆపార్టీ నాయకులు ఏడుపాయల నుంచి ఎర్రవల్లికి పాదయాత్ర చేపట్టారు. కల్వకుంట సర్పంచ్ అందె కొండల్‌రెడ్డి, శంకరం పేట మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో యాత్ర ప్రారంభమైంది. ముందుగా ఏడుపాయల వనదుర్గమ్మను దర్శించుకుని కేసీఆర్ ఆయురా రోగ్యాలతో ఉండాలని పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారి ప్రసా దాన్ని కేసీఆర్‌కు అందజేసేందుకు ఎర్రవల్లికి పాదయాత్రగా బయలు దేరారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, సర్పంచ్ కనకరాజు, నవీన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు : తహసీల్దార్



ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేస్తున్న అధికారులు

పెద్దశంకరంపేట, నవంబరు 16, ప్రభాతవార్త : రానున్న రబీ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు దూరంగా ఉండి, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని అధికారులు సూచించారు. సోమవారం పెద్ద శంకరంపేటలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నారాయణ మాట్లాడుతూ.. దుకాణదారులు నిల్వఉన్న వరి విత్తనాలను సంబంధిత కంపెనీలకు తిరిగి పంపించాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వరి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ అధికారి నాగం కృష్ణ మాట్లాడుతూ.. రైతులు వరికి బదులుగా కంది, పెసర, మినుము, జొన్న, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. తనిఖీల్లో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

శబరిమల యాత్రకు ఆర్టిసి సేవలు వినియోగించుకోవాలి

పెద్దశంకరంపేట, నవంబరు 16, ప్రభాతవార్త : అయ్యప్ప మాల ధారులు శబరిమల యాత్రకు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని నారాయణఖేడ్ ఆర్టీసీ డీఎం సుబ్రహ్మణ్యం సూచించారు. సోమవారం పెద్దశంకరంపేట ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాన్ని సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు. ప్రయాణికుల రద్దీ, అందుకు అనుగుణంగా నడుపుతున్న బస్సుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆర్టీసీ కార్గో సేవల నిర్వహణను పరిశీలించారు. అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రాయితీతో శబరిమలకు బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. మాలధారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది రాధాకిషన్, ఫరీద్ పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్టాండ్ పరిశీలిస్తున్న డిఎం సుబ్రహ్మణ్యం

పేదలకు చేయూత పింఛన్లు అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పింఛన్ మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, నవంబరు 16 ప్రభాతవార్త : అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే జుక్కల్ శివారులోని కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన పంపిణీ చేశారు. ఈకార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ నగేష్‌కుమార్ శేట్కర్, నాయకుడు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో 204, మండలంలో 584పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. పింఛన్ల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న వృద్ధులు, దివ్యాంగులు, పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, పేదలకు ఆశించిన స్థాయిలో న్యాయం జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పండరిరెడ్డి, షారూఖ్‌ఖాన్, రుక్మిణి గోపాల్‌రెడ్డి, మహేష్ చౌహన్, సురేఖ విఠల్, సుబుర్, మైతాబ్, వివేకానంద,లక్ష్మణ్, పత్రీ రామకృష్ణ, విజయ్ బుజ్జి, స్వప్న అభిషేక్ శెట్కర్, ముంతాజ్ సెట్, శెట్టి శంకర్, మొహీద్, నగేష్, తాహెర్ అలీ, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మండల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



జాతర పత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

రేపటి నుంచి ఎల్లమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాలు

సంగారెడ్డి, నవంబరు 16, ప్రభాతవార్త : గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పరిధిలో ఈనెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్న ఎల్లమ్మతల్లి మూడో వార్షికోత్సవ వేడుకలకు ఆలయ నిర్వాహకులు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా వేడుకలకు హాజరుకావాలని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యతో పాటు వార్డు కౌన్సిలర్లను ఆలయ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ వార్షికోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షి స్తూ భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

సతీష్ కుటుంబానికి అండగా ఉంటా : రాహుల్ కిరణ్

రాయికోడ్ నవంబరు 16, ప్రభాతవార్త : మండల పరిధిలోని మామిడిపల్లి బిఆర్ఎస్ నాయకులు సతీష్ తల్లి భూమమ్మ మృతివార్త తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాహుల్‌కిరణ్ ఆమె అంతక్రియలకు హాజరై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సతీష్ కుటుంబానికి పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విట్టల్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్, మామిడిపల్లి గ్రామ సర్పంచ్ మైబూబ్‌పాటిల్, నాయకులు నజీమ్ పాటిల్,మాజీఎంపీటీసీ నిరంజన్, మండల నాయకులు రవికుమార్, శ్రీను, అశోక్, అంజి,సర్పంచులు మొగులయ్య, రాకేష్ పాల్గొన్నారు.

జిజ్ఞాస పరిశోధనా ప్రాజెక్టుల్లో

నర్సాపూర్ డిగ్రీ కళాశాలకు రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి

నర్సాపూర్, నవంబరు 16 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే జిజ్ఞాస పరిశోధనా ప్రాజెక్టుల పోటీల్లో నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర విభాగం విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతిని సాధించి విజేతలుగా నిలిచారు. బహుమతులు సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.ప్రవీణ అధ్యక్షతన నిర్వహించగా ఈ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ బి. చైతన్యరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర విభాగానికి చెందిన విద్యార్థులు, డా. సురేష్ కుమార్, జువాలజీ లెక్చరర్ పర్యవేక్షణలో రూపొందించిన నర్సాపూర్ అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న పక్షుల రకాలు అనే పరిశోధనా ప్రాజెక్టు రాష్ట్రస్థాయి ప్రదర్శనలో నివుణుల ప్రశంసలు అందుకోవడంతో పాటు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది.ఈ పోటీల్లో పూర్వ మెదక్ జిల్లా పరిధిలోని తొమ్మిది డిగ్రీ కళాశాలల ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి విజేతలుగా నిలిచాయి. ఈ సందర్భంగా విజేతలకు ప్రత్యేకంగా బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరఫున ప్రాజెక్టులో పాల్గొన్న విద్యార్థులు ఎం. వైష్ణవి, ఎస్. ప్రణయ, ఆర్. పూజిత, దుర్గ మహేశ్వరి, జి. ఐశ్వర్యలతో పాటు ప్రాజెక్టు పర్యవేక్షకులు డా. బి. సురేష్ కుమార్ ముఖ్య అతిథి బి. చైతన్య రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతి చెక్కులు, ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. హుస్సేన్, ఇతర కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విజేత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



విజేతలకు బహుమతి ప్రశంస పత్రాలు అందుకుంటున్న దృశ్యం

ఆశా కార్యకర్తలకు రూ. 18 వేలు వేతనం ఇవ్వాలి

బిఆర్‌టియు, సిఐటియు నేతలు

మెదక్, నవంబరు 16, ప్రభాతవార్త : ఆశా వర్కర్లకు నెలకు రూ.18,000 వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, రూ.50 లక్షల ప్రమాద బీమా కల్పించాలని బీఆర్టీయూ, సీఐటీయూ యూనియన్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. డిమాండ్ల సాధన కోసం సీఐటీయూ, బీఆర్టీయూ యూనియన్ల ఆధ్వర్యంలో మెదక్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, అదనపు కలెక్టర్ నాగేష్ సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు జుబేర్ అహ్మద్ మాట్లాడుతూ, ఆశావర్కర్లు 20 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల విజయానికి కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గర్భిణులకు సేవలు అందించడం, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, టీకాల కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణ, ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలులో నిరంతరం కష్టపడుతున్నప్పటికీ వారికి ఇప్పటికీ కనీస వేతన భద్రత లేకపోవడం బాధాకరమన్నారు. ఆశావర్కర్లతో ప్రభుత్వం అనేక రకాల పనులు చేయించుకుంటూ పారితోషికాలు మాత్రమే చెల్లిస్తోందని, ఎంత కష్టపడి పనిచేసినా అనారోగ్యం, ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు కనీస ఆర్థిక భద్రత కూడా లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 2023లో ఆశా వర్కర్లు సమస్యల పరిష్కారానికి సమ్మెచేసిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశావర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని, నెలకు రూ.18,000 వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం, కోశాధికారి కే. నర్సమ్మ, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు జుబేర్ అహ్మద్, బీఆర్టీయూ గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు బైరి రాజు, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శ్యామల, సమత, జిల్లా కార్యదర్శి, నాయకులు రాణి, పెంటమ్మ, స్వప్న, సుజాత, సావిత్రి, దేవమ్మ, లక్షి ్మ, కవిత, మంజుల, పుష్ప, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

సగరులను బిసి ఎ జాబితాలో చేర్చాలి

మెదక్ కలెక్టరేట్ ఎదుట సగర సంఘం నిరసన దీక్ష

మెదక్, నవంబరు 16 ప్రభాతవార్త : సగర కులస్థుల దీర్ఘకాలిక డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మెదక్ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) అంబదాస్ రాజేశ్వర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా సగర సంఘం అధ్యక్షుడు సంధిళ్ల సాయిలు సగర మాట్లాడుతూ, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న సగరులను బీసీ ఖిడిఖి గ్రూప్ నుండి ఖిఏఖి గ్రూప్‌లోకి మార్చాలని డిమాండ్ చేశారు. సగర ఫెడరేషన్‌ను కార్పొరేషన్‌గా ఉన్నతీకరించి, తక్షణమే పాలక మండలిని నియమించాలని కోరారు. జీవో 59ని సవరించి ప్రభుత్వ కాంట్రాక్టు పనులలో సగరులకు రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా, సగరులను నిర్మాణ రంగ కార్మికులుగా గుర్తించి ఆరోగ్య భద్రత కార్డులతో పాటు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై సగర భగీరథ మహర్షి విగ్రహాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర, కోశాధికారి ధ్యాప బాలకిషన్ సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్కు దత్తాద్రి సగర, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కల్లెట్ల రవీందర్ సగర, జిల్లా నాయకులు ధ్యాప రాజు సగర, రెడ్డిపల్లి ముకుందం సగర, ఉప్పరి శేఖర్ సగర, రామారపు యాదగిరి సగర, ఉప్పరి సాయిలు సగర, ఉప్పరి యాదగిరి సగర, ఉప్పరి నవీన్ సగర, ద్యాప బాబు సగర, రాములు సగర, ఉప్పరి సాయిబాబా సగర, మర్కు అజేష్ సగర, రేవెల్లి వినయ్ సగర పాల్గొన్నారు.



కలక్టరేట్ ఎదుట దీక్ష చేస్తున్న సంఘం నాయకులు



చేయూత పెన్షన్లను పంపిణీ చేస్తున్న చంద్రశేఖర్, రామలింగారెడ్డి

కోహిర్‌లో చేయూత పింఛన్లను పంపిణీ

జహీరాబాద్ నవంబరు 16 ప్రభాతవార్త : కోహిర్ పట్టణంతోపాటు మండలానికి మంజూరైన నూతన చేయూత పింఛన్లను సోమవారం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మాజీమంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ చంద్రశేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ పి రామలింగారెడ్డి, కోహిర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదలకు చేయూత పింఛన్లు మంజూరు చేస్తూ అండగా నిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సువర్ణ మల్లన్నపాటిల్, పట్టణ అధ్యక్షుడు ముజాఫర్, మాజీ పట్టణ అధ్యక్షులు శంషీర్ అలీ, వైస్ చైర్మన్ హస్నన్ జావీద్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మాతబస్సుమ్, కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు..

ఈశ్వరాలయంలో వైభవంగా విగ్రహాల ప్రతిష్టాపన

న్యాల్‌కల్, నవంబరు 16, ప్రభాతవార్త: మండల పరిధిలోని రేజింతల్ గ్రామంలో నిర్మించిన ఈశ్వరాలయంలో విగ్రహాల ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు వేద బ్రహ్మణుల మంత్రోచ్చరణ మధ్య కొనసాగుతున్నాయి. సోమవారం ఆలయంలో గణపతి, పార్వతి దేవి, కుమారస్వామి, ధ్వజ్జంభం, నాగదేవత విగ్రహాల ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు నేత్ర పర్వంగా నిర్వహించారు. పూజలకు మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ పార్టీ నాయకులతో హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ రామలింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షద్ అలీ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, కౌన్సిలర్ మహేష్ కుమార్,ఆలయ కమిటి సభ్యులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీ అనంత పద్మనాభ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

నారాయణఖేడ్, నవంబరు 16: ప్రభాతవార్త: సంజీవన్‌రావుపేట్ గ్రామంలో శ్రీలక్ష్మీ అనంత పద్మనాభ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి పూజలు, అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పండరి రెడ్డి, రమేష్ చౌహన్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు చేయూత పెన్షన్ల పంపిణీ

న్యాల్‌కల్, నవంబరు 16, ప్రభాతవార్త: ఈ నెల 17వ తేదీన న్యాల్‌కల్‌లోని రైతువేదికలో ఉదయం 11.30 గంటలకు నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు మండల ఇంచార్జి ఎంపిడిఓ నరేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు రైతు వేదికకు సకాలంలో చేరుకుని పెన్షన్లను అందుకోవాలని నరేష్‌బాబు సూచించారు.

టిపిటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

కొల్చారం, నవంబరు 16 ప్రభాతవార్త : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) మండల కార్యవర్గ ఎన్నిక సమావేశం ఆదివారం జడ్పీహెచ్ఎస్ కొల్చారంలో జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షులు కె. యాదగిరి, నాయకులు వి.సంసయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎల్.పీర్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా పి.యాదగిరి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి.జీవ రత్నం, కమల్, రఘురామ్, కోశాధ్యక్షులుగా యాదగిరి, రాజు, ఘోష్, సంయుక్త కార్యదర్శులుగా కె.అనంత్, వి.జగదీష్, వి.వేణుమాధవ్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షులు పీర్‌సింగ్, ప్రధాన కార్యదర్శి పి. యాదగిరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. 55 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న రూ. 2 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, సామూహిక బదిలీలను మంజూరు చేయాలని, జీవో నంబర్ 25ను రద్దు చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్లు మంజూరు పత్రాలు పంపిణీ



లబ్ధిదారులకు మంజూరుపత్రాలను అందిస్తున్న సర్పంచ్ దయాకర్‌గౌడ్

కొల్చారం, నవంబరు 16, ప్రభాతవార్త : మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన 39 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఆదివారం గ్రామానికి చెందిన 39 మంది లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దయాకర్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామానికి 39 చేయూత పింఛన్లు మంజూరు చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి పోతంశెట్టిపల్లి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

అమీన్‌పూర్, నవంబరు 16 ప్రభాతవార్త : అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో భ్రమరాంబ కేతమ్మ సమేత మల్లికార్జున స్వామి, రేణుక ఎల్లమ్మ దేవస్థానాల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవం గా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వార్ల ఆశీస్సులు పొందారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు .

వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి పరీక్షలు

వెల్దుర్తి, నవంబరు 16, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా సోమవారం నాడు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంగీత తూప్రాన్. జి వీరకుమార్, అప్తాలమిక్, నువ్వు పాల్గొని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్ళ అద్దాలు అవసరం అని గుర్తించారు. త్వరలో వీరికి కళ్లద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు. గతంలో వైద్య పరీక్షల ద్వారా గుర్తించిన 35 మంది విద్యార్థులకు కళ్ళద్దాలు ఇవ్వడం జరిగింది. విద్యార్థుల